# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జూలై 29, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## 2-3 రోజుల్లో నీట్ రాష్ట్రస్థాయి ర్యాంకులు

**రాష్ట్రాలవారీగా జాబితా సిద్ధంచేస్తున్న డీజీహెచ్ఎస**

హైదరాబాద్, జూలై 28: సవరించిన నీట్ ఫలితాలను ఎన్టీఏ మూడ్రోజుల క్రితం విడుదల చేసిన నేపథ్యంలో మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస) విడుదల చేయనుంది. తాజా ఫలితాల్లో చాలా మంది ర్యాంకులు మారాయి. ప్రస్తుతం డీజీహెచ్ఎస రాష్ట్రాలవారీగా అభ్యర్థుల ర్యాంకుల జాబితాను సిద్ధం చేస్తోంది. ఆ డేటాను రాష్ట్రాలకు పంపనుంది.





## జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌పై కేసు

**వాణిజ్యపన్నుల శాఖ ఫిర్యాదుతో సీసీఎస్‌లో నమోదు**

**ఎఫ్ఐఆర్‌లో అయిదో నిందితుడిగా పేరు**

**అక్రమాలకు 'స్పెషల్ ఇనిషియేటివ్స్' వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడి**

హైదరాబాద్: జీఎస్టీ కుంభకోణంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాణిజ్యపన్నులశాఖ అదనపు కమిషనర్ ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్(హైదరాబాద్ రూరల్) శివరామప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నిందితులుగా ఉన్న ఈకేసులో అయిదో నిందితుడిగా సోమేశ్‌కుమార్‌ను చేర్చారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11

- మిగతా 2వ పేజీలో

## మను మురిపించెన్!



**10మీ ఎయిర్ పిస్టల్‌లో కంచు మోగించిన బాకర్**

**ఒలింపిక్ పతకం సాధించిన భారత తొలి మహిళా షూటర్‌గా రికార్డు**

**త్రుటిలో చేజారిన రజతం.. పారిస్‌లో దేశానికి తొలి పతకం**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పతక ఖాతా తెరిచింది. ఆదివారం మహిళల 10మీ ఎయిర్ పిస్టల్‌లో మను బాకర్ కాంస్యం సాధించింది. రజతం కోసం హోరాహోరీగా పోటీపడ్డ ఆమె 221.7 స్కోరుతో ఆఖరికి మూడో స్థానంలో నిలిచింది. గేమ్స్ రికార్డు సృష్టిస్తూ.. 243.2 పాయింట్లతో కొరియా అమ్మాయి జిన్ యెవో స్వర్ణం గెలిచింది. కొరియాకే చెందిన కిమ్ యెజి (241.3) రజతం గెలుచుకుంది. క్వాలిఫికేషన్‌లో 580 స్కోర్ చేసి మూడో స్థానంలో నిలిచిన మను.. ఫైనల్లోనూ అదిరే ప్రదర్శన చేసింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్ రజతం, గగన్ నారంగ్ కాంస్యం గెలిచాక.. ఓ భారత షూటర్ పతకం గెలవడం ఇదే తొలిసారి.

**రజతం కొద్దిలో..:** ఫైనల్లో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన మను.. నిలకడైన ప్రదర్శన చేసింది. 8 మంది షూటర్ల తుది పోరులో ఏ దశలోనూ టాప్-3లో చోటు కోల్పో లేదు. ఓ దశలో రజత పతక రేసులో నిలిచింది. చివరి షాట్ (ఆ షాట్ తర్వాత మూడో స్థానంలో ఉన్న వాళ్లు ఎలిమినేట్ అవుతారు) ముందు వరకు కిమ్ యెజిపై 0.1 పాయింట్ ఆధిక్యంతో రెండో స్థానంలో ఉంది. కానీ ఆఖరి షాట్లో మను 10.3 పాయింట్లు స్కోర్ చేయగా.. కిమ్ 10.5 పాయింట్లు స్కోర్ చేసి స్వర్ణ పోరు (మరో రెండు షాట్లు)కు అర్హత సాధించింది. ముందు నుంచి ఆధిక్యంలో ఉన్న జిన్ యెవోనే విజేతగా నిలిచింది.



## ఆగస్టులో 2 లక్షల్లోపు మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం

**2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్‌రెడ్డి పేరు ప్రకటించి ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కల్వకుర్తిలో జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ**

మహబూబ్‌నగర్: ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పురపాలిక పరిధిలోని కొట్ర తండా వద్ద కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆవిష్కరించారు. అంతకుముందు కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల్లోపు పంటరుణాలన్నీ మాఫీ చేయాలని ఓ వ్యక్తి(మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి) నాకు సవాల్ విసిరారు.

ఆగస్టులో రుణమాఫీ చేస్తామని నేను చెప్పాను. ఆగస్టు రాకముందే రూ.లక్షలోపు మాఫీ చేసి చూపించాను. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం.

### తండ్రీకుమారుల మధ్యే సమన్వయం లేదు

కాంగ్రెస్ అధికారంలోకి రావటం వల్లే పేదలకు కష్టాలొచ్చాయని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అంటున్నారు. పేదలకు కష్టాలు రాలేదు. వారి కుటుంబానికే కష్టాలు వచ్చాయి. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికే మాపై విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు రావాలని నేనంటే.. ఆయన రారని, తామే వస్తామని, బావ, బావమరుదులమే సమాధానం చెబుతామని ఈ నెల 24న కేటీఆర్ అన్నారు. 25న మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ఉంటే.. 11.30 గంటలకే కేసీఆర్ వచ్చి కూర్చున్నారు. వారి మధ్యే సమన్వయం లేదు. అధికారం కోల్పోయిన బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

### కార్యకర్తలకు అండగా ఉంటా

రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మోసిన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత తీసుకుంటాం. నేను నాయకుడిని కాదు. కార్యకర్తల్లో కార్యకర్తను. కార్యకర్తలను ప్రజాప్రతినిధిగా గెలిపించి.. సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సమాయత్తం కావాలి.

### జైపాల్‌రెడ్డి సూచనతోనే తెలంగాణ వచ్చింది..

2023 బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు తలుపులు మూసి, లైట్లు తీసేసి బిల్లును ఆమోదించుకుందని, తల్లిని చంపి బిడ్డను కాపాడారని తీవ్రమైన ఆరోపణ చేశారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు వచ్చినప్పుడు సభలో గందరగోళం ఏర్పడి.. తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని ఆందోళన చెందుతోంటే సభ వాయిదా పడింది. అప్పుడు స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్‌కు జైపాల్‌రెడ్డి ఓ సూచన చేశారు. తలుపులు మూసి

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణకు కరెంటు వద్దా?

**ఎన్టీపీసీ నాలుగు సార్లు లేఖలు రాసినా ఎందుకు స్పందించరు?**

**మీ అలసత్వంతో 2,400 మెగావాట్ల విద్యుత్ ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి**

**సర్కారుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శ**



న్యూఢిల్లీ, జూలై 28: రామగుండం మెగా పవర్ ప్లాంట్ల పీపీఏపై ఎన్టీపీసీ ఎన్నిసార్లు లేఖలు రాసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై రాష్ట్రానికే తొలి హక్కు ఉంటుందని, అయితే, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వంతో ఈ కరెంటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి తలెత్తవచ్చని హెచ్చరించారు. తెలంగాణకు విద్యుత్ అవసరం లేదా? అని ప్రశ్నించారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తు చేశారు.

మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వివరించారు. రూ.10,598.98 కోట్ల వ్యయంతో

- మిగతా 2వ పేజీలో



## జలాశయానికి పోటెత్తిన వరద

**నేడో.. రేపో తెరుచుకోనున్న శ్రీశైలం గేట్లు**

**రోజుకు 40 టీఎంసీల చొప్పున చేరిక**

**భద్రాచలం వద్ద స్వల్పంగా తగ్గిన వరద**

**మహారాష్ట్రలో భారీ వర్షాలతో మేడిగడ్డ వద్ద అప్రమత్తత**

హైదరాబాద్, భద్రాచలం: శ్రీశైలం జలాశయంలోకి భారీ వరద చేరుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి 4.41 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. రోజుకు దాదాపు 40 టీఎంసీల రాకతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 873.40 అడుగులకు చేరుకుంది. ఎగువ కృష్ణా ప్రాజెక్టులు ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి దాదాపు 3.20 లక్షల క్యూసెక్కులు చొప్పున దిగువకు విడుదలవుతుండగా, జూరాల నుంచి 2.98 లక్షల క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నాయి.

- మిగతా 2వ పేజీలో



## దమ్ముంటే కొడంగల్‌లో పోటీ చెయ్..

**అక్బరుద్దీన్‌కు కేంద్ర మంత్రి సంజయ్ సవాల్**

హైదరాబాద్: మజ్లిస్ నేత అక్బరుద్దీన్‌కు దమ్ముంటే కొడంగల్ నుంచి పోటీ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సవాల్ చేశారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటికో ఇన్‌చార్జిగా ఉండి ఆయనకు డిపాజిట్ కూడా దక్కకుండా ఓడిస్తామని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం ఏమైనా కాంగ్రెస్, మజ్లిస్ జాగీరా? అని నిలదీశారు. 15 నిమిషాలు సమయం ఇస్తే హిందువులను నరికి చంపుతామన్న

- మిగతా 2వ పేజీలో



## డిపాజిట్లు రాని పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్: భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. పాతబస్తీలో బోనాల ఉత్సవాల సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కరోనా వంటి మహమ్మారులు రాకుండా ప్రజలందరినీ కాపాడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారని చెప్పారు. ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలన్నారు. పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం భారాసపై ఆయన విమర్శలు గుప్పించారు. "అఖిలపక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డిజైన్‌తో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తాం. మూసీ నదిని ప్రక్షాళన చేస్తాం. పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రాని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది" కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



## బోనమెత్తిన భాగ్యనగరం

హైదరాబాద్‌లో ఘనంగా ఉత్సవాలు.. పాత బస్తీలో అంబరాన్నంటిన వేడుకలు

2లో

# జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌పై కేసు

- మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బిగ్‌లీప్ అక్రమాలు తేలడంతో లోతుగా దర్యాప్తు**

ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపుదారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది.

**అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు**

బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడించింది.



# జలాశయానికి పోటెత్తిన వరద

- మొదటిపేజీ తరువాయి

తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. దీంతో సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం ప్రాజెక్టు గేట్లు తెరిచే అవకాశాలున్నట్లు ఇంజినీరింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుదుత్పత్తి కేంద్రాల ద్వారా నాగార్జునసాగర్‌కు 53 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

**రెండో ప్రమాద హెచ్చరిక ఎత్తివేత**

మరోవైపు గోదావరిలో వరద స్వల్పంగా తగ్గింది. భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు 52.8 అడుగులకు తగ్గడంతో మూడో ప్రమాద హెచ్చరికను విరమించారు. రాత్రి 9 గంటలకు 47.8 అడుగులకు తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరికనూ ఉపసంహరించారు. 43 అడుగుల కంటే నీటిమట్టం తగ్గితే మొదటిదీ ఎత్తివేయనున్నారు. భద్రాచలంలోని కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీలకు శనివారం చేరుకున్న వరద ఇంకా తగ్గకపోవడంతో బాధితులు పునరావాస కేంద్రంలోనే ఉన్నారు. పట్టణ శివారున జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టను తొలగిస్తే అంతర్రాష్ట్ర రవాణాకు మార్గం సుగమం కానుంది. మేడిగడ్డ వద్ద గోదావరిలో 4 లక్షల క్యూసెక్కుల వరద నమోదవుతోంది. సమ్మక్క సాగర్ వద్ద 8.45 లక్షలు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ వద్ద 11.65 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి.

**మహారాష్ట్రలో భారీ వర్షాలు: దేవేంద్ర ఫడణవీస్**


మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, భాండార ప్రాంతంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో గోశిఖుర్ద్ డ్యాం 33 గేట్లు తెరిచామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీకి వచ్చే వరదను ముందుగా అంచనా వేసేందుకు ఎగువ నుంచి వచ్చే వరదపై అప్రమత్తం చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ సమాచారం అందజేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ రాష్ట్రంలో భారీ వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ నీటిపారుదలశాఖకు అందించామని తెలిపారు.

**నేడు, రేపు తేలికపాటి వర్షాలు**

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ సూచించింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ములుగు జిల్లా మల్లంపల్లిలో 3.3, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)లో 1.9 సెం.మీ. వర్షం కురిసింది.

# ఆగస్టులో 2 లక్షల్లోపు మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం





- మొదటిపేజీ తరువాయి

తెలంగాణ బిల్లు ఆమోదింపజేసుకుంటే కచ్చితంగా తెలంగాణ ఏర్పడుతుందని చెప్పారు. ఆయన సూచనతోనే ఆరోజు తెలంగాణ వచ్చింది. ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదు. ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు చేశారు" అని ముఖ్యమంత్రి అన్నారు. సభలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపలి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, శంకర్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ, కుమారులు అరవింద్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కుమార్తె అరుణ, అల్లుడు ఆనంద్‌రెడ్డి, తమ్ముళ్లు పద్మారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ స్థలాన్ని పరిశీలించిన సీఎం**

కందుకూరు, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 57 ఎకరాల భూమిని సీఎం రేవంత్‌రెడ్డి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి.. ఆదివారం రాత్రి పరిశీలించారు. స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన సీఎం.. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంగర నుంచి వర్సిటీ వరకు 200 అడుగుల రోడ్డు పనులు వేగంగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.



# బోనమెత్తిన భాగ్యనగరం..

### హైదరాబాద్‌లో ఘనంగా ఉత్సవాలు.. పాత బస్తీలో అంబరాన్నంటిన వేడుకలు

### లాల్ దర్వాజ గుడికి పోటెత్తిన భక్తజనం.. అమ్మవారి సన్నిధిలో ప్రముఖుల పూజలు

హైదరాబాద్ సిటీ: నెత్తిన బోనమెత్తిన ఆడబిడ్డల భక్తి పారవశ్యం.. అమ్మవారు ఆవహించి సిగమూగిన శివసత్తుల పూనకం.. ఒంటి నిండా పసుపు ధరించి, ముఖానికి మెరిసే రంగులద్ది, చేతిలో కొరడా ఝుళిపిస్తూ పోతరాజుల వీరంగం.. డప్పు చప్పుళ్లు, పోరగాళ్ల చిందుల నడుమ ఆదివారం హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల పండుగ జోరుగా సాగింది. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఇక్కడి ప్రముఖ ఆలయమైన లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి దేవస్థానంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాకాళికి కొత్త బట్టలు పెట్టి, బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా లాల్‌దర్వాజలో ఉత్సవాలు జరిగే రోజునే నగరవాసులందరూ బోనాల పండుగను జరుపుకుంటారు. పండుగ సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు కోళ్లు, యాటలతో భక్తులు మొక్కులు చెల్లించారు.



# తెలంగాణకు కరెంటు వద్దా?

- మొదటిపేజీ తరువాయి

చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో, మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను గతేడాది అక్టోబరు 3న, రెండో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఈ ఏడాది మార్చి 4న ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారని పేర్కొన్నారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్‌లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 85 శాతం తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారని తెలిపారు. మిగిలిన 2400 మెగావాట్ల ప్రాజెక్టును సైతం త్వరగా పూర్తి చేయాలని కేంద్ర భావిస్తోందని, దీనికోసం ఎన్టీపీసీతో తెలంగాణ ట్రాన్స్‌కో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్టీపీసీ గతేడాది అక్టోబరు 5న, ఈ ఏడాది జనవరి 9, జనవరి 29, ఏప్రిల్ 29 తేదీల్లో నాలుగు లేఖలు రాసినట్టు వివరించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. దీంతో రామగుండం ఎన్టీపీసీ-2 ప్రాజెక్టు నుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి తెలంగాణ ప్రభుత్వానికి లేదని తాము భావించాల్సి వస్తుందని, అటువంటి సందర్భంలో, ఆ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తి అయ్యే కరెంటును దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు అనుమతి ఉంటుందని కూడా ఎన్టీపీసీ తన లేఖల్లో స్పష్టం చేసిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

తెలంగాణలో 2030 నాటికి విద్యుత్ డిమాండ్ రెట్టింపు కాబోతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌పై తొలి హక్కు తెలంగాణ ప్రజలదేనన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కరెంటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దీంట్లో భాగంగానే తెలంగాణలో కూడా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని భావిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదన్నారు.

# దమ్ముంటే కొడంగల్‌లో పోటీ చెయ్..

- మొదటిపేజీ తరువాయి

వ్యక్తిని డిప్యూటీ సీఎం చేస్తామని సీఎం రేవంత్ చెప్పడం సిగ్గుచేటని సంజయ్ విమర్శించారు. ఆదివారం ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని బంగారు బోనం సమర్పించారు. పాతబస్తీలోని పలు ఆలయాలను సందర్శించారు.

ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కాశీ, అయోధ్య తరహాలో పాతబస్తీ రూపురేఖలు మారుస్తామని ప్రకటించారు. లాల్‌దర్వాజ అమ్మవారి ఆలయానికి రూ.10 కోట్లు కేటాయిస్తామని గత పాలకులు హామీ ఇచ్చి విస్మరించారని.. వారికి ఏ గతి పట్టిందో ప్రస్తుత పాలకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ పండక్కి రూ.33 కోట్లు కేటాయిస్తే, పాతబస్తీలోని 24 దేవాలయాల కమిటీల నిర్వహణకు కేవలం రూ.5 లక్షలు ఇచ్చిందని.. బోనాలు, గణేశ్, దసరా ఉత్సవాలకు ఎందుకు నిధులివ్వరని ప్రభుత్వాన్ని నిలదీశారు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే ఊరుకోబోమని సంజయ్ హెచ్చరించారు.

"నేను వాస్తవాలు మాట్లాడితే మతతత్వం అంటారా? బరాబర్ మాట్లాడతా. నేను ఏ మతాన్నీ కించపరచలేదు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే ఊరుకునే ప్రసక్తేలేదు" అని తేల్చిచెప్పారు. "పాతబస్తీలోని యాకత్‌పురా, కోమటివాడ, చందూలాల్ బారాదరి ప్రాంతాల్లో బోనాలు జరుపుకొనే



పరిస్థితి లేదని ఒక పెద్దాయన వాపోయారు. అలాంటి వారందరికీ నేను హామీ ఇస్తున్నా. బీజేపీ అధికారంలోకి రాగానే, ప్రతి వీధిలో బోనాలను అధికారికంగా నిర్వహిస్తాం. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా చేస్తాం" అని ప్రకటించారు. తబ్లిగీ జమాతే సంస్థకు రూ.2.4 కోట్లు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం నిస్సిగ్గుగా చెప్పుకొందని, ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన సంస్థకు ఇక్కడ నిధులు ఎలా ఇస్తారు? అని సంజయ్ నిలదీశారు.

**మజ్లిస్ గోడమీది పిల్లి..:** మజ్లిస్ గోడమీది పిల్లిలాంటి పార్టీ అని, అధికారంలో ఎవరు ఉంటే వారివైపు వెళుతుందని సంజయ్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే కాంగ్రెసను తిట్టి గులాబీ గడీలోకి వెళ్లారని.. ఇప్పుడు బీఆర్ఎసను తిట్టి కాంగ్రెస్ పంచన చేరారని ఆరోపించారు. మజ్లిస్ నేతలకు వాళ్ల వ్యాపారాలు బాగుంటే చాలని.. పాతబస్తీలో ట్యాక్సులు, బిల్లులు కట్టవద్దన్నది వారి ఆలోచనని ఆరోపించారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మొక్కలు ముడుపులు చెల్లించుకున్న భక్తులు**

**డప్పు వాయిద్యాల మధ్య ఊగిన శివసత్తులు**

**పోతురాజుల నృత్యాలు, మహిళల ఆటపాటలు**

**ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో నిండిఉన్న ఆలయాలు**



బండ్లగూడ జాగీర్ ,28 జులై (వాయిస్ టుడే ): ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని భక్తులు అమ్మవారి ఆలయాల్లో ఆదివారం మొక్కులు సమర్పించుకున్నారు.

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మహిళలు, యువతులు నెత్తిన బోనం ధరించి ధూప దీపాలతో, డప్పు వాయిద్యాల మధ్య పోతురాజుల విన్యాసాలు.వేపాకులు చేతబట్టి శివం ఊగిన శివసత్తుల తో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ధూప దీపాలతో నైవేద్యాలు సమర్పించి భక్తులు తమ మొక్కులు సమర్పించుకున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్:- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగిర్, హైదర్శ కోట్ లోని అమ్మవారి ఆలయాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, స్థానిక ప్రజలు కలిసి ఎమ్మెల్యేకు పూలమాల శాలువాతో సన్మానించారు.ఎమ్మెల్యే వెంబడి మాజీ మేయర్ మహేందర్ గౌడ్, 20వ డివిజన్ కార్పొరేటర్ సాగర్ గౌడ్,ఆయా కాలనీలా నాయకులు, ప్రజలు, భక్తులు ఉన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలు

**నివాళులు అర్పించి, పూలమాలను వేసిన కూతాడి నర్సింహ**



వాయిస్ టుడే న్యూస్, జులై 28 పిర్జాదిగూడ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ అధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూతాడి నర్సింహ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి కేవలం నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావు దేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేప్పాటరని, తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెలో శాశ్వతంగా ఉండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డి భాస్కర్ రెడ్డి, గడ్డం లక్ష్మణ్, డా, చాంద్ పాషా, శ్రీనివాస్, పి.శేఖర్ రెడ్డి, సాయి నాగార్జున, ప్రసాద్, హేమంత్ కుమార్, రమేష్, మధు, సువర్ణ, ఆమని, తెదేపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## బోనాలు సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు



జూబ్లీహిల్స్ జులై 28 (వాయిస్ టుడే) బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ ఆధ్వర్యంలో బోనాలు ఏర్పాటు. . బోరబండ బోనాలను పురస్కరించుకొని పోచమ్మ దేవాలయంలో ఘనంగా అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్న మంత్రులు కార్పొరేటర్లు పాల్గొన్నారు .. ముఖ్య అతిథులుగా విచ్చేసిన గడ్డం ప్రసాద్ కుమార్ శాసన స్పీకర్ మరియు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు ఖైరతాబాద్ డిసిసి ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మరియు శ్యామల మధుప్రియ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి సన్మానం చేసి మెమొరండం అందించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసి యుద్దీన్ అమ్మవారిని దర్శించుకునేందుకు తదితర నాయకులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన నాయకులు, ప్రజలు, భక్తులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనంద్. లక్ష్మణ్ గౌడ్ .రవీందర్ .శంకర్.పద్మారావు సురేందర్. వెంకటేష్. కాంగ్రెస్ నాయకులు నర్సింహ మహేష్ కృష్ణవేణి.వలి.కవిత.మున్న. శంకర్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూసాపేట్ చిత్తరమ్మా ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్

కూకట్‌పల్లి, జులై 28(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రములో ఘనంగా నిర్వహించే ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని మూసాపేట్ శ్రీ చిత్తరమ్మ దేవాలయంలో వాయిస్ టుడే ఎం డి కొత్త లక్ష్మణ్ పటేల్ అమ్మవారి దర్శన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గురజాల మల్లేష్ కొత్త లక్ష్మణ్ పటేల్, డైరెక్టర్ సూర్య తేజను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పగడాల వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ దాదె వెంకట్, బుస అభిషేక్ పాల్గొన్నారు.





## ఆగస్టు 4న వెస్ట్ క్రాంతి కాలనీలో బోనాలు

**కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి..!**

వాయిస్ టుడే న్యూస్, జూలై 28 మేడిపల్లి : ఆగస్ట్ 4వ తేదీ ఆదివారం నాడు జరగబోయే అమ్మవారి బోనాల ఉత్సవాలలో భాగంగా ఈరోజు వెస్ట్ క్రాంతి కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశనికి వారి ఆహ్వానం మేరకు స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, పాల్గొన్నారు..బోనాల పండుగకు పోచమ్మ అమ్మవారి గుడికి పెయింటింగ్ ,లైటింగ్,ఫ్లవర్ డెకరేషన్,సౌండ్,మంచినీటి ఏర్పాట్లను చర్చించరు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు అసోసియేషన్, కార్యవర్గ సభ్యులు,కాలనీ పెద్దలు,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో ఘనంగా బోనాల పండుగ

**బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు..!**

**బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..!**

వాయిస్ టుడే న్యూస్, జులై 28 బోడుప్పల్ : బోడుప్పల్ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తిని రిమాండ్ పంపిన మేడిపల్లి పోలీసులు



వాయిస్ టుడే న్యూస్, జూలై 28 మేడిపల్లి : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రోడ్డు నెంబర్ 3 అక్షయ్ నగర్ కాలనీ లో గల నిర్మానుష్య ప్రదేశంలో గంజాయ్ అమ్ముతున్నారనే సమాచారం మేరకు SIP – అనిల్ కుమార్, HC 3579 శ్రీకాంత్, HG ప్రణీత్‌లు SOT Teamతో కలిసి వెళ్ళి రక్కి చేయగా అక్కడ ఒక వ్యక్తి రాయిపై కూర్చొని ప్లాస్టిక్ బ్యాగ్ తో అనుమనస్పదంగా కనిపించాడు వెంటనే అతని వద్ద వున్న బ్యాగ్ ని చెక్ చేయగా అందులో 700 గ్రాముల గంజాయి లబించినధి అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగ అతని పేరు చర్ల సంపత్ కుమార్ తండ్రి సత్యం వయస్సు: 21yrs అతను గణేష్ R/o ఖమ్మం వద్ద నుండి గంజాయ్ కొని ధానిని చిన్న చిన్న కవర్ లలో పెట్టి అమ్ముతుండగా అతన్ని పట్టుకొని రిమాండ్ కు పంపమని మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి తెలిపారు.



## సాయిప్రియలోని పెద్దమ్మ తల్లి దర్శనం చేసుకున్న కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**అమ్మ వారి ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా ఉండాలి: తుంగతుర్తి రవి**

వాయిస్ టుడే న్యూస్, జూలై 28 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతపూర్ సాయి ప్రియ కాలనీలో గల పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,వారు మాట్లాడుతూ కాలనీలోని ప్రజలు అష్టైశ్వర్యాలతో, సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమం లో సాయి ప్రియ కాలనీ పెద్దమ్మ తల్లి %డ% గణేష్ ఉత్సవ సొసైటీ అధ్యక్షులు ఆకుల కమలాకర్ ,జనరల్ సెక్రెటరీ మంద వెంకటరెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ సరసం రవీందర్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, మహేశ్వరప్ప, సాయి బాబా,కృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశిస్సులు ప్రజలందరిపై ఉండాలి..!

**బోడుప్పల్ బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న తోటకూర వజ్రెష్ యాదవ్**



వాయిస్ టుడే న్యూస్, జులై 28 బోడుప్పల్ : గ్రామ దేవతల దయ ప్రజలందరిపై ఉండాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు బోడుప్పల్ బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని అన్నారు. ఊరి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా గ్రామ దేవతలు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారనే నమ్మకంతో ప్రజలు ఏటేటా గ్రామ దేవతలకు బోనం సమర్పిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, నాయకులు పోగుల వీరారెడ్డి,కొత్త కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజలు పాల్గొన్నా రహేమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ జులై 28 (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ వినాయక నగర్ లో ఉన్న పోచమ్మ ఆలయానికి రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయాలను..సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీర్వాదం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగారి యాదగిరి సింగారి శ్రీనివాస్ మన్సూర్ సాబీర్ ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం నాచారం ,మీర్పేట్ హెచ్ బి కాలనీ ,ఏ ఎస్ రావు నగర్ ,చెర్లపల్లి ,కాప్రా డివిజన్ లోని పలు దేవాలయలలో సందర్శించి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,అంజి రెడ్డి,సీతారాం రెడ్డి,పెద్ది శ్రీనివాస్,నాచారం మహంకాళి దేవాలయ ఛైర్మెన్ కృష్ణ రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,రాజి రెడ్డి ,పాకాల రాజు,అల్లూరయ్య ,డివిజన్ అధ్యక్షులు అంజన్న ,నాగశేషు ,శ్రీకాంత్ రెడ్డి ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,గోపాల్ యాదవ్ ,మహేష్ యాదవ్ ,నెమలికొండ సునీల్ రెడ్డి ,పవన్ ,నాగరాజ్ ,అనిల్ ,ఆజీజ్ ,శ్రీకాంత్ రెడ్డి ,భూపాల్ రెడ్డి ,సురేష్ ,కిషోర్ ,ప్రవీణ్ కుమార్ ,విట్టల్ ,లింగం ,సంతోష్ రెడ్డి ,నర్సింహ ,పూర్ణ యాదవ్ ,అనిల్ గుప్తా ,రాకేష్ యాదవ్ ,ఈశ్వర్ యాదవ్ ,ఉదయ్ ,జెమిని, సుబ్బు ఉమ ,పుణిమ ,రమేష్ కుమార్ ,కట్కూరి శ్రీనివాస్ రెడ్డి ,ప్రేమ్ కుమార్ ,పాపోజి ప్రవీణ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్ లోని పళ్ళు దేవాలయలో అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి లు దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో తౌఫిక్ ,భాస్కర్ గంగా పుత్ర, లూకాస్ ,సందీప్ ,వల్లపు శ్రీకాంత్ ,యాదవ్ ,అశోక్ ,శంకర్ ,రజాక్ ,చింటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి : జులై 28(వాయిస్ టుడే)

తెలంగాణ ఆషాడ మాసం బోనాల పండుగలను పురస్కరించుకొని మూసాపేట్ బంగారు మైసమ్మ దేవాలయం లో మూసాపేట్ డివిజన్ టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రాము కుటుంబ సామెతంగా అమ్మవారికి బోనం సమర్పించి మెక్కులు తీర్చుకున్నారు.





## బోనాల పండుగ సందర్బంగా అమ్మవారు దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని అన్ని డివిజన్ల లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాలను సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీర్వాదం అందుకోవడం జరిగింది.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా అమ్మవారి ఆశీస్సులు కలకాలం కొనసాగాలని ప్రార్ధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల బి ఆర్ ఎఫ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లె పహాడ్ గ్రామం నుండి ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామం నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ప్రజాపాలనలో అభివృద్ధి సాధ్యం అవుతుందని,ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారిలో పటేల్ గూడెం గ్రామం నుండి గవ్వల సంతోష్..బిఆరెస్ పార్టీ యువజన సీనియర్ నాయకుడు,వస్పరి ఐలయ్య బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు,ఆత్మకూరు మండలం పల్లె పహాడ్ గ్రామం నుండి మిర్యాల వెంకటేష్,విరసోమయ్య,అంభోజు,కనకయ్య, ప్రశాంత్,అశోక్,తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.



## చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 ,7 తేదీల్లో పలు బీసీ డిమాండ్ల సాధన కోసమై చేపట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవరకొండ నరేష్ చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసం సురేష్, రాష్ట్ర నాయకుడు వాసం సాంబయ్య, సంజు కుమార్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు కుళ్ళ సతీష్,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంపత్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆవునూరి సతీష్ మహిళా నాయకులు చిత్తారి రజిత, శ్రీలత, సాగరిక, ఆలేరు మండల్ బహదూర్ పెట్ గ్రామ ఎక్స్ సర్పంచ్ కూళ్ల నరసింహులు,రాష్ట్ర యూత్ ఇన్చార్జి నాగరాజు చారి శివ కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కాలిపోయిన ఇళ్లను పరిశీలించి, కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మూడు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ సభ్యుడు బీర్ల ఐలయ్య పరామర్శించారు.మందనపల్లి గ్రామంలో రెండు ఇల్లు విద్యుత్ షాక్ తో దగ్ధం కావడంతో బాధితులైన జువ్వ గాని పారిజాత భాస్కర్ గౌడ్,కోటగిరి పుష్పమ్మ కుటుంబాలను,అదే గ్రామంలోని మావూరం కృష్ణ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాలను పరామర్శించారు,కాలిపోయిన ఇళ్లను పరిశీలించి ఆర్ధిక సహాయం అందజేశారు.ప్రభుత్వం నుండి కూడా సహాయం అందిస్తామన్నారు.





## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎలాంటి సందర్భం లోనూ ఆరోగ్యం విషయంలో అలసత్వం వహించకండి**

జమ్మికుంట జూలై 28(వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం లోని సంజీవని మల్టీస్పెషల్టి హాస్పిటల్ డాక్టర్ ఉడుగుల సురేష్ MD జనరల్ ఫిజీషియన్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వ్యాధులు వస్తున్నాయి ఈ సీజన్లో పరిసర ప్రాంతాల లో నీటిని నిలువగా ఉంచకూడదు వాటి వలన దోమలు ప్రబలుతూ వ్యాధులు వ్యాప్తి చెందుతూ ఉంటాయని, ప్లేట్లెట్స్ తగ్గడం వలన చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందన్నారు, వర్షాలు కురుస్తున్న సమయంలో నీరును వేడి చేసుకుని చల్లర్చుకుని తాగవలెను అని తెలిపారు. డాక్టర్ కాంశెట్టి కిషోర్ కుమార్ MBBS MD, వైద్య నిపుణులు మాట్లాడుతూ అస్తమా ఉన్నవారు మిల్లులో పనిచేసే కార్మికులు పత్తి రైతులు, తాపీ మేస్త్రీలు, దుమ్ములో పని చేసే ప్రతి వారు దుమ్ముకు దూరంగా ఉండాలి బీడీ గాని సిగరెట్ గాని తాగేవారు , చాతిలో నొప్పిగాని శ్వాస తీర్చుకోవడంలో ఇబ్బందికరంగా ఉన్నచో తప్పకుండా దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కి వెళ్లి డాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని పాటించాలని కోరినారు.



## గంజాయి కట్టడికి కలిసికట్టుగా కృషి చేద్దాం..

**యువజన సంఘాల నాయకుడు మామిడి రాజు**



ఇల్లంతకుంట: అత్యంత ప్రమాదకర మత్తు పదార్ధమైన గంజాయి ని మన మండలంలో లేకుండా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల యువజన నాయకుడు ఎమ్ రాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలో గంజాయి ఉపయోగించే వారి సంఖ్య పెరిగిందని పోలీసులు అంటున్నారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చున్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని. ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరిలోనైనా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు .సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా. ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన అన్నారు.

## నిరుపేదల నివేశన స్థలంలో మున్సిపల్ చెత్త డంపింగ్




జమ్మికుంట జూలై 28 (వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275,76,77,78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 300 నిరుపేద కుటుంబాలకు నివేషణ స్థలం మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది.ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు.స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయిలలో జీవనం కొనసాగిస్తున్నారు.ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు.విషయం తెలుసుకున్న సదరు బాధితులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు,అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, చీదరింపులకు గురయ్యామని తెలిపారు.ఈ సందర్భంగా నివేషణ స్థలాలు కోల్పోయిన పలువురు బాధితులు మాట్లాడుతూ 2006లో నిరుపేదలకు కేటాయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది.నేడు మళ్లీ నిరుపేదల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.కాబట్టి మాపై దయతలచి ఇక్కడినుండి డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి,మా నివేషణ స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలి లేనియెడల ఇక్కడే మేము టెంటు వేసుకొని నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వెంకటేశ్వర్లు,చిట్టి పెద్దులు, ఎస్ సమయ,శంకర్,అనిల్,గూడపు రమా,రాజలక్ష్మి, కనకం సరోజన,మల్లీశ్వరి,చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్



వాయిస్ టుడే ప్రతినిధి జూలై 28: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే సిడిపి నుండి నిధులు మంజూరు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులూ గ్రామస్తులు ఉన్నారు.

## మానవత్వానికి మారుపేరు అల్లం దంపతులు



సుల్తానాబాద్ న్యూస్ పెద్దపల్లి జిల్లా జూలై28(వాయిస్ టుడే) సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్తలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు,వివరాలకు వెళ్తే ఎలిగేడు మండలం బుర్హాన్ మియా పేట్ గ్రామానికి చెందిన. అక్కినపల్లి.శ్రీనివాస్ గత పదిహేను సంవత్సరాల క్రితం సుల్తానాబాద్ లో వడ్రంగి పని చేసుకుంటూ పొట్ట చేత పట్టుకొని జీవనోపాధి కొనసాగిస్తున్నాడు, తనకు ఇద్దరు కూతుర్లు కాగా గత నెల పన్నెండు న శ్రీనివాస్ రాజీవ్ రహదారి గుండా వెళుతూ ఉండగా అనుకోకుండా వాహనం ఢీకొట్టడంతో పదిహేను రోజులపాటు కోమాలో ఉండి మరణించాడు.ఈ సంఘటన తెలుసుకున్న సుల్తానాబాద్ పట్టణ సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు,నిరుపేద కుటుంబానికి ఇద్దరు ఆడపిల్లలు కావడంతో వారిద్దరి పేరు మీద కేంద్ర ప్రభుత్వం సంస్థ అయినా పోస్ట్ ఆఫీస్ లో కేవీపీ పాలసీ పది వేల రూపాయలు డిపాజిట్ గా చేసి పాసు బుక్కులను వారికి ఆదివారం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ , శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా ( అవార్డు ) పొందిన సిరిసిల్ల జిల్లా యువకుడు

**ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ హెూసూర్, తమిళనాడులో ప్రధానం**



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 28:రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన కల్లేపెల్లి శ్రీధర్ గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ లో ఆయుర్వేదం నాడి వైద్యరంగంలో తన సేవలందిస్తున్నాడు. ఈ సేవలను గుర్తించిన ఎషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ,హెూసూరు, తమిళనాడు వారు కల్లేపెల్లి శ్రీధర్ కి గౌరవప్రదమైన డాక్టరేట్ అవార్డును శనివారం క్లారెస్టా హెూటల్స్, హెూసూర్ తమిళనాడు లో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాస్టర్ వి. బాబు విజయన్ ఎషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు %a% అడ్వైసరి బోర్డు, డా.కె.ఎ.మణికరణ్, ప్రెసిడెంట్ ఆఫ్ తమిళనాడు,డా. జ్ఞానశేఖర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కృష్ణగిరి లు కల్లేపెల్లి శ్రీధర్ ని అభినందించి గౌరవ ప్రధమైన డాక్టరేట్ అవార్డుని అందజేశారు. ఈ సందర్భంగా కల్లేపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వైద్యరంగంలో తన సేవలను గుర్తించి తమిళనాడులో ఈ అవార్డును అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ పట్టానందుకున్న కల్లేపెల్లి శ్రీధర్ ను రాజన్న సిరిసిల్ల మిత్ర బృందం అభినందించారు.

## మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్పొరేటర్

జమ్మికుంట జూలై 28 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ లో ఆదివారం రోజు 204 బూత్ లో మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ 1 డివిజన్ కార్పొరేటర్ మరియు కన్వీనర్ కొలగాని శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ జనరల్ సెక్రెటరీ పల్లపు రవి, 204 బూత్ అధ్యక్షురాలు A సృజన, శ్రీ బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

## ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య పాఠశాలల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## రంగంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, వీర్నపల్లిలో సీసీ రోడ్డు పరిశీలన

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 28:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య పాఠశాలల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.దుమాల ఏకలవ్య విద్యాలయాన్ని ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని తరగతి గదులు, మైదానం, డైనింగ్ హాల్, టాయిలెట్స్ ను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ మందిత్, ఉపాధ్యాయులు ఉన్నారు.



### రంగంపేటలో పరిశీలన

వీర్నపల్లి మండలం రంగంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్ లోని తరగతి గదులు, మైదానం, వంట గది, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. స్కూలు లో మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఎంఈఓ రఘుపతిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం మూడు తరగతి గదులు ఉన్నాయని, దాదాపు 70 మంది విద్యార్థులు చదువుతున్నారని మరోగది నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ దృష్టికి ఎంఈఓ తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. స్కూల్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

### రోడ్డు పనుల పరిశీలన

ఎల్లారెడ్డిపేట నుంచి మర్రిమడ్ల దాకా రోడ్డు నిర్మాణంలో భాగంగా వీర్నపల్లి మండల కేంద్రంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఏ.ఈ శ్రీకాంత్, స్కూల్ కాంప్లెక్ హెచ్.ఎం శ్రీనివాస్, హెచ్ఎం మానసవీణ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖ మానవత్వం..

## వైద్యానికి 1,15,000 రూపాయల సహాయం

వరంగల్ జులై 28(వాయిస్ టుడే) గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ నిరుపేద కుటుంబానికి చెందిన సింగారపు ప్రవళిక ఎండి బాబా దంపతుల కూతురు చిన్నారి అమీనా గత కొన్ని నెలలుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని పాప తల్లితండ్రులు డివిజన్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివ కు చెప్పడం జరిగింది. ఈ విషయన్ని శివ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లడం తో వెంటనే స్పందించిన మంత్రి సురేఖ పాప వైద్యనికి కయ్యే పూర్తి ఖర్చు 1,15,000 రూపాయలు సీఎం సహాయనిధి నుండి %బూజ% ద్వార అందజేయడం జరిగింది. సమస్య పై వెంటనే స్పందించి సహాయం చేసిన మంత్రి కొండా సురేఖ కు చిన్నారి అమీనా తల్లితండ్రులు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్, పిసిసి కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, కాగితోటి సోమన్న, కొత్తూరు రాజు, తాళ్ల పెల్లి బాలు గౌడ్, రామ రఘునాథ్, %ంు% జావీద్ , సింగారపు రాజకుమార్ పాల్గొన్నారు..



## దివ్యానికేతన్ పాఠశాల పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 27 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు.

### నాటి మధురస్మృతును నెమరువేసుకుని మైమరిచిపోయిన మిత్రులు

వరంగల్ జూలై28 (వాయిస్ టుడే ఖిలా వరంగల్ రంగశాయిపేటలోని దివ్యనికేతన్ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ఆదివారం నాడు దూపకుంట రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 1997 స్కూల్ బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు 27 సంవత్సరాల తర్వాత కలుసుకొని అనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి వారితో గల అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. నేటి ఉరుకు పరుగుల జీవితంలో ఒకరినొకరు పలకరించే సమయం కూడా లేకుండా యాంత్రిక జీవనం గడుపుతున్నారు. అలాంటిది 27 సంవత్సరాల తర్వాత కులుసుకున్న బాల్య మిత్రులంతా చిన్న పిల్లలు గా మారిపోయి పాఠశాల అనుభవాలను గుర్తు చేసుకొని ఆనందపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్ రావు, రాము, అమర్నాథ్, సిరాజ్, షఫీ, రమేష్, విద్యార్థులు మునుకుంట్ల చంద్రమౌళి, వనం రవి కిరణ్, శంకేసి రాజేందర్, బలభద్ర దేవేందర్, కందగట్ల ప్రకాష్, సృజన్, సూర్య ప్రకాష్, లింగమూర్తి, దేవేందర్, శ్రీధర్, రహీం మిర్జా అలి బేగ్, గుర్రాల రాజేందర్, ప్రసాద్, చిట్ల రాజు, మంజుల, రాధిక, సంధ్యారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాల పండుగ



వాయిస్ టుడే న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి పందిర్ల లింగం గౌడ్ అద్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ జరిగింది. ఆషాఢ మాసం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిర్ల లింగం గౌడ్, పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, పందిర్ల బాల్ రాజు గౌడ్ లు తమ తమ ఇండ్ల నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుల్లతో మహిళలు బోనమెత్తి మొక్కలు చెల్లించుకున్నారు, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయపూజారి నవీన్ చారి ప్రత్యేక పూజలు చేసి టేంకాయలు కొట్టి బోనాలు సమర్పించుకున్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటీ నర్సయ్య , కాంగ్రెస్, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి, గిరిధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు బండారి బాల్ రెడ్డి, గుండాడి రాం రెడ్డి, సూడిది రాజేందర్, నంది కిషన్, గుర్రపు రాములు, పందిర్ల సుధాకర్ గౌడ్, గంట రమేష్ గౌడ్, మెండె శ్రీ నివాస్ యాదవ్, గంట కార్తిక్ గౌడ్, బుచ్చి లింగి సంతోష్ గౌడ్, మర్త న్నపేట లక్ష్మన్ గౌడ్, అంతేర్పుల గోపాల్, తదితరులు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజారి నవీన్ చారి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

వాయిస్ టుడే జూలై 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం దుబ్బాసి అరుణ (45) అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ తండా పాండు గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,కర్రోల్ల నర్సింలు, రవి, బాలయ్య, పోచయ్య,మహేష్,రఘుపతి,బాలకృష్ణ,కిష్టయ్య,నరేష్,మల్లయ్య తదితరులు ఉన్నారు






## ఫండుస్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

కరీంనగర్ జులై 28(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక పాఠశాల ఫండుస్ స్కూల్ లో బోనాల ప్రాముఖ్యత ను అద్దం పట్టేలా ఉత్సవాలను కరస్పాండెంట్ పద్మజ ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పోతు రాజు విన్యాసాలు, శివ సత్తుల పూనకాలు, డోలు మద్దెల దరువు ల మధ్య విద్యార్థుల నృత్యాల తో కన్నుల పండుగ గా ఈ వేడుకను నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ స్నేహ సుశా%శీ%క్ రెడ్డి ప్రసంగిస్తూ బోనాల ప్రాముఖ్యత,ప్రారంభమైన తీరు తెన్నులు విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కండి..

### గో సేవ మహా పుణ్యకార్యం

### గురూజీ పూజ్య శ్రీ రమేష్ బాయ్ ఓజా

కరీంనగర్ జులై 28(వాయిస్ టుడే )వ్యాపారవేత్తలు, సంఘ సంస్కర్తలు , మేధావులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, గో సేవ మహా పుణ్యకార్యం లాంటిదని గురూజీ శ్రీ రమేష్ బాయ్ ఓజా అన్నారు. గుజరాత్ రాష్ట్రం పోరు బందర్ లోని సందీపిని విద్యానికేతన్ నిర్వాహకులు గురూజీ శ్రీ రమేష్ బాయ్ ఓజా ఆదివారం కరీంనగర్ లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కరీంనగర ప్రముఖులు భగవాన్ దాస్ కార్వా, వేణుగోపాల్ కార్వా ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రముఖ వ్యాపారవేత్త కేసర్ మల్ కార్వా జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి వేడుకలకు గురూజీ హాజరయ్యారు. అనంతరం కరీంనగర్ మండలం ఒద్యారం లో గల శ్రీ హాను మాన్ దాస్ గోశాల ను గురూజీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం బాగున్నప్పుడే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. సమాజంలో వివిధ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు తగిన భరోసా తోడ్పాటును అందించడానికి సమాజంలో గుర్తింపు కలిగిన వారందరూ ముందుకు రావాలన్నారు. మెరుగైన సమాజ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. తమ ఆధ్వర్యంలో గుజరాత్ లోని పోరుబందర్ లో నిర్వహిస్తున్న విద్యానికేతన్ లో దాదాపు 2000 మంది అమ్మాయిలు ఉచిత విద్యాభ్యాసం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## ఘనంగా పోచమ్మ బోనాల మహొత్సవం

కరీంనగర్ జులై 28(వాయిస్ టుడే )ఎం.ఆర్. మున్నూరు కాపు సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు తీసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి హరిశంకర్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ MR.మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రాజేందర్ అధ్యక్షులు నాంచారి రాజయ్య ప్రధానకార్యదర్శి వేదంతం సత్యనారాయణ ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణ,శ్రీరామ్ నరేందర్ కమిటీ సభ్యులు కుల పెద్దలు,మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల మహొత్సవంలో పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పనులకు భూమి పూజ

భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 28: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా భీమదేవరపల్లి, ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, కొప్పూరు, కొత్తపల్లి, కొత్తకొండ గ్రామాలకు ఓపెన్ జిమ్ సెంటర్లు మంజూరైనట్లు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ తెలిపారు. ఆదివారం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. త్వరలోనే ఓపెన్ జిమ్ ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గూల్ల పూర్ణచందర్, సట్ల మధు, బొల్లంపల్లి కాంతారావు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 28 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ డీడీ కార్యాలయంలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, తెలంగాణ విద్యార్థి సమాఖ్య ల ఆధ్వర్యంలో ఎస్సీ డీడీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, రేగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సమస్యల నిలయాలుగా మారాయని, విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి సౌకర్యం లేదని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా స్నానాల గదులు లేవని, విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవాలన్న ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. కొన్ని వసతి గృహాలు శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని,అంతేకాకుండా వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులకు విష జ్వరాలు వ్యాపించి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని,అదేవిధంగా క్రిమి కీటకాలు,పాముల బెడద పొంచి ఉన్నాయని తెలియజేశారు. స్థానికంగా ఉండాల్సిన వసతిగృహ వార్డెన్లు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ జిల్లా కేంద్రానికి పరిమితం అవుతున్నారని.దీంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగిన,విష జ్వరాలు వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలియక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోతున్నారని వాపోయారు. ఈ విషయాల పై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి స్పందించి వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు పక్కాభవనాలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని, స్థానికంగా విద్యార్థులకు అందుబాటులో ఉండనటువంటి వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## బాహుపేట గ్రామంలో వాటర్ ప్లాంట్ & సిసి కెమెరాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బిబి మండలం బహుపేట గ్రామంలో సీసీ కెమెరాలు,వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేర నియంత్రణ కు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.ప్రజలుకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,డీసీపీ రాజేష్ చంద్ర,ఏసీపీ,సిఐలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఏసిరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

**సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి**

వాయిస్ టుడే జులై 28( సిద్ధిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, 33వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసి రెడ్డి నర్సింహారెడ్డి, జీవితం ప్రజలకు స్ఫూర్తిదాయకమని చిన్నతనం నుండి విప్లవ భావాలకు ఆకర్షితుడై ఆంధ్ర మహాసభలో చేరి నాడు ఆలేరులో జరిగిన ఆంధ్ర మహాసభ పై పోలీసులు జరిపిన కాల్పుల్లో తన తొడ నుండి తూటా బయటికి వెళ్లిన జనక లేదన్నారు. అప్పటినుండి సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల కోసం తన జీవితాన్ని మొత్తం ప్రజాసేవకు అంకితం చేస్తూ పెళ్లి కూడా చేసుకోకుండా గడిపిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని. ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూములను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచిపెట్టిన గొప్ప నాయకుడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి షఫీ, నాయకులు పిడిశెట్టి సాయిలు, చిలక యాదగిరి, బాబు, సూర కనకరాజు, యాదగిరి, యాదయ్య, మురళి, ఎండి సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటాము

**ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం అందజేస్తాము**

**టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాస రావు**



సూర్యాపేట ,జూలై 28(వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటామని టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన జర్నలిస్టు సందీప్ ఇంటికి ఆదివారం వెళ్ళి సందీప్ కుటుంబ సభ్యులను మీడియా ప్రతినిధులతో కలిసి సందీప్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి పరామర్శించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు సందీప్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందని అన్నారు. సూర్యాపేట లో అందరితో కలసిమెలసి పనిచేస్తున్న సమయంలో సందీప్ మరణించడం సహచర జర్నలిస్టులకు చాలా భాధను కలిగించిందని అన్నారు. సందీప్ సతీమణి, పిల్లలకు ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం అందిస్తామని, రాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి లను కలిసి సందీప్ కుటుంబ పరిస్థితి పై వివరిస్తానని అన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని తప్పకుండా సందీప్ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్,గన్నోజు జనార్ధన చారి, కార్యదర్శి ఎబిన్ మల్లేష్, హెచ్ ఎం టీ వీ నాగరాజు,తల్లాడ చందన్, ఆంధ్రజ్యోతి నాగరాజు, కొండ్లె క్రిష్ణయ్య, రామకృష్ణ, రామచంద్ర రాజు, జహీర్, తండు వెంకటేష్, పాషా, ప్రవీణ్, కాటంగౌడ్, శంకర్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో లేగ దూడ మృతి

వాయిస్ టుడే జులై 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) మర్కుక్ మండలం చేబర్తి గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి 25 కెవి సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫారం తక్కువ ఎత్తులో ఉండడం చేత ట్రాన్స్ఫారం తీగకు తగిలి ఒక్కసారిగా విద్యుత్ షాకుకు గురై లేగ దూడ అక్కడికి అక్కడే మృతి చెందింది. రైతు కుంటకొమ్ము లక్ష్మయ్య గత కొన్ని నెలలుగా పెంచుకుంటున్న లేగ దూడ మృతి చెందడంతో రైతు కుటుంబ సభ్యుల కన్నీరు మున్నీరయ్యాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంవల్ల దాని చుట్టూ ఉన్నటువంటి గడ్డిని చూసి లేగ దూడ వెళ్లి విద్యుత్ తీగలకు తగలడం చేత మృతి చెందిందని రైతు కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ప్రభుత్వమే రైతును ఆదుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ సమీపంలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను తగు

# అంధుని జీవితానికి పోలీసుల ఆసరా...!!

**నిలువనీడలేని కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చిన మానవత్వం...**

**ఖాకీ దుస్తుల్లో ఉన్న కరుణామూర్తులంటూ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, పోలీస్ అధికారులకు స్థానిక ఎస్సై కి చేతులు జోడించి మొక్కిన నిరుపేద కుటుంబం..**





మహబూబాబాద్ జూలై 28. వాయిస్ టుడే ప్రతినిధి.: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామంలో మందుల నాగన్న అనే అంధుడు తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు.కంజర కొడుతూ, పాటలు పాడుతూ యాచకవృత్తితో నాగన్న జీవించేవారు. కంటిచూపు లేకపోవడంతో తల్లిదండ్రుల తోడుగా యాచిస్తూ జీవించేవాడు. పెద్దనాగారంలో నిలువనీడ కూడా లేకపోవడంతో ఓ..ప్లాస్టిక్ పట్టా కట్టుకొని ఎండకుఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ దయనీయంగా జీవించేవాడు.

నర్సింహులపేట ఎస్ఐ గండ్రాతి సతీష్ ద్వారా ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ బాస్ సుధీర్ రాంనాద్ కేకన్ మానవత్వంతో స్పందించారు. నిలువనీడలేని ఆ..అంధుని కుటుంబానికి పోలీసులే ఆసరాగా మారాలనే ఆలోచనతో ముందుకు సాగారు. బిఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మంచి మనసులో పుట్టిన ఆలోచన స్థానిక ఎస్సై సహకారంతో ఆచరణలోకి వచ్చింది.., ప్లాస్టిక్ కవర్ నీడలో బ్రతుకొక నరకంగా గడిపిన ఆ..కుటుంబానికి భరోసా లభించింది.కనీసం వారు కలలో కూడా ఊహించుకోనట్లుగా పక్కాగృహాన్ని పోలీస్ శాఖ స్వయంగా నిర్మించి బహుమతిగా ఇచ్చింది. మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ స్వయంగా పెద్దనాగారం వచ్చి అంధుడు మందుల నాగన్న తో కలిసి ఇంటిని ప్రారంబించారు.

కుచేలుని ఇంటికి ఆ..శ్రీకృష్ణుడు కదిలివచ్చినట్టుగా..!! కంటిచూపులేని, నిలువనీడైనాలేని ఓ..కరికదరిద్రుని ఇంటికి జిల్లాపోలీస్ బాస్ కదిలిరావడం.. కానుకగా ఏకంగా ఓ..ఇంటినే బహుమతిగా ఇవ్వడంతో ఆ..కుటుంబం ఆనందబాష్పాలతో తడిసి ముద్దయ్యింది.. మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ లోని మానవీయకోణాన్ని, ఎస్పీ దిశా నిర్దేశకత్వంలో జిల్లాపోలీస్ ల పనితీరును ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.శభాష్ మహబూబాబాద్ పోలీస్ అంటూ అభినందనలతో ముంచెత్తుతున్నారు...బి



## ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో పేదలకు భూమి దక్కేవరకు పోరాటం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 28) అర్హులైన పేదలకు భూమి దక్కేవరకు పోరాడటమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నారు. ముదిగొండ అమరవీరుల పదేహేడవ వర్ధంతి కార్యక్రమం స్థానిక మంచికంటి భవన్లో జరిగింది. ముందుగా అమరవీరుల స్థూపానికి పార్టీ సీనియర్ నాయకులు వై వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ పదిహేడు సంవత్సరాల క్రితం పేదలకు ఇల్లు స్థలాలు కావాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నిర్వహించిన పోరాటాలు ఎంతోమంది పేదలను భూమి కొరకు ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొచ్చేలా చేసాయని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు లేకుండా పాశవికంగా ముదిగొండలో కాల్పులు జరిపిందని ఆయన విమర్శించారు. శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం శ్రేణులు హాజరైన ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాగించిన నరమేధానికి ఏడుగురు అమరవీరులు బలయ్యారని ఆయన అన్నారు. తర్వాత వచ్చిన పాలకులు కూడా పేదలకు భూమి ఆశ చూపించి ఓట్లు దండుకున్నారే తప్ప భూ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరించుతున్నాయని ఈ పద్ధతి విడనాడి ప్రజలు న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా పేపర్ ప్రకటనలకు పరిమితం కాకుండా తక్షణమే ఆచరణ రూపంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు భూ పంపిణీ జరిగే వరకు పోరాటాలు కొనసాగించడమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్ పట్టణ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య, నాయకులు ఊపేశ్,సూరం ఐలయ్య ,చంద్రన్న, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు ఎక్కడ

**బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకుడు పల్లె రమేష్ యాదవ్**



వాయిస్ టుడే జులై 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) ఆరు గ్యారంటీలో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకుడు పల్లె రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ములుగు మండలంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఎకరానికి రూపాయలు 15 వేలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలయపన చేస్తుందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తుంది అన్నట్లు కేవలం లక్షలోపు రుణమాఫీ సవాలక్ష ఆంక్షలు విధిస్తున్నారని విరమించారు. కేవలం ఇరవై ముప్పై వేలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టు రెండు లక్షల రుణమాఫీ ఏ ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు పండించిన సన్న ధాన్యానికి బోనస్ గా రూపాయలు 500 ప్రకటించి చేతులెత్తేసిందన్నారు. ప్రజక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదు అన్నారు.

## చేయి చేయి కలిపి.. మిత్రుని కుటుంబానికి భరోసా కల్పించారు

**కలిసి చదువుకున్నారు .. కష్టాల్లో అండగా ఉన్నారు**

**స్నేహితుని కుటుంబానికి 40 వేలు, క్వింటాల్ బియ్యం అందజేత**



వాయిస్ టుడే జులై 28( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన నీరటి రాజశేఖర్ అకాల మరణంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తమ డిగ్రీ బ్యాచ్ స్నేహితులు పల్లెటూరు ప్రసాద్, శాంసన్,రాజు, శేఖర్,విద్య సాగర్, క్రిష్ణ తదితరులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 40 వేల రూపాయలు , క్వింటాల్ బియ్యాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు .స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు . బాధిత కుటుంబ పరిస్థితిని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని కోరారు.




## ఏ బి ఏ పి జిల్లా అధ్యక్షులు ముత్యంరాజుకు సన్మానం

సూర్యాపేట జులై 28 వాయిస్ టుడే టుడే ప్రతినిధి): అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి నీ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు, కే అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు టి పుల్లంరాజు లు ఘనంగా సన్మానించారు. శని, ఆదివారం లలో ఖమ్మం పట్టణం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కమిటీ సమావేశం, జాతీయ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం నకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 200మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ కి అధ్యక్షులు గా ఎన్నికైన రంగు ముత్యంరాజు గురుస్వామిని మెమెంటో తో సన్మించారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి లు బెల్లం హరిప్రసాద్, బేతి తీర్మల్ రావు, సిరిశెట్టి రాజేష్ గౌడ్ ,, రాచర్ల రమేష్, బలంజనేయులు, అది మోహన్ రెడ్డి,కర్నా సిద్దు, భాస్కరచారి, వంకాయలపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ముత్యంరాజు గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప ధర్మాప్రచార సభ ద్వారా సూర్యాపేట జిల్లా లో భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ మీద ధర్మ సమాజ్ పార్టీ

**మిరుదొడ్డి మండల కేంద్రంలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ ( డి.ఎస్.పి ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు**



వాయిస్ టుడే జులై 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా"బుద్ధి లేని బడ్జెట్ ఇది గుద్ది సంపండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని.ముడు కోట్ల మంది( బీసీ ఎస్సీ ఎస్టీ ) ప్రజల పై చిల్లర పైసలు ఇసిరేసినట్టు ఉంది ఈ బడ్జెట్ కథ.90%( బీసీ ఎస్సీ ఎస్టీ ),స్టేటపేద ప్రజలను విముక్తి చేయగలిగేది విద్య ,వైద్యం,ఉపాధి" రంగాలు కదా! మరి ఈ మూడింటికి కేటాయించిన బడ్జెట్ చూస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి, సిగ్గు,శరం ఈ మూడు లేవని నిర్ధారణ ఐయ్యింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఏదో విప్లవం వచ్చి పడుతుందని ( బీసీ ఎస్సీ ఎస్టీ )అమాయక ప్రజల్ని మాయ చేసి ఓట్లు దండుకొని చివరికి ఈ బడ్జెట్ లో "చిప్ప" చేతికి ఇచ్చారు. "చేతి" గుర్తు కే ఓటేసేటట్టు "చిప్" ని మా మెదడ్లో పెట్టారు.ఈ తెలంగాణ ప్రభుత్వానికి.మూడు కోట్ల మంది ( బీసీ ఎస్సీ ఎస్టీ )ప్రజలు రోజూ తమ రక్తం ధారబోసి వేల కోట్లు పన్నులు కడుతున్నారు. మా ప్రజలు ఒక్క ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ద్వారా తాగే సారా పైసలే 30 వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి కడుతున్నారు (పన్నుల రూపంలో) మరి ఇలాంటి ప్రజలకు రాజ్యంలో వాటా ఇవ్వకపోతే ఇవ్వకపోయిన్రు కనీసం జీవితం బాగుపడటానికి "అభివృద్ధి సంక్షేమ" చర్యలైనా చేపట్టాలి కదా ..?

మా( బీసీ ఎస్సీ ఎస్టీ) పిల్లలు చదివే కూలిపోయే స్కూల్స్ కి, హాస్టల్స్ కు బడ్జెట్ ఏది..?

మా( బీసీ ఎస్సీ ఎస్టీ ) ప్రజలు సచ్చిపోయే ఆసుపత్రు లకు బ్రతికే బడ్జెట్ ఏది..?

మా ( బీసీ ఎస్టీ ఎస్సీ )లకి సరైన ఉద్యోగ–ఉపాధి ఏది..?

ఈ బడ్జెట్ లో "భూమి"లేని పేదలకు ఎందుకు భూమిని పంచరు..?

అర్హులైన మా ప్రజలందరికీ కొంపలెందుకు కట్టరు ?

అలాంటప్పుడు మా నుండి వేల కోట్ల పన్నులు తీసుకోవడం బంద్ చేయండి. మా ప్రజల పై చిల్లర పైసలు విసిరేసినట్టుగా ఉంది ఈ బడ్జెట్. ఈ చిల్లర పైసలతో మాకు సావు తప్ప బ్రతుకులేదు. అందుకని... ఈ సంవత్సరంలో.మాకు తిండి లేక, మాకు వైద్యం లేక సచ్చే సావులకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం. అంటే రాబోయే మా మరణాలన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే అనీ "ధర్మ సమాజ్ పార్టీ " ప్రకటిస్తుంది.ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఖతం చేస్తాం అని ( డి ఎస్ పి )నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,మండల అధ్యక్షులు దీపక్ రాజ్,ఉపాధ్యక్షులు రవి మండల నాయకులు దయాకర్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు..